# ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 113 శనివారం 14-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## ప్రజల సాక్షిగా.. అభివృద్ధి పనులు..

### ఇచ్చిన మాట ప్రకారం హామీల అమలు : ఎమ్మెల్యే నాయిని



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్క టిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 61వ డివిజన్ ప్రశాంత్ నగర్, 63వ డివిజన్ తిలక్ నగర్,8 వ డివిజన్ మార్కస్ స్కూల్ ఆవరణలో సుమారు రూ. 2.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిర్దిష్ట గడువులో పనులను పూర్తి చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు అందు బాటులోకి తీసుకురా వాలని సంబంధిత అధికారు లకు సూచించారు. ప్రజాపాల నలో భాగంగా అభివృద్ధి అంటే కేవలం జీవోలు తీసుకురా వడం, పత్రికా ప్రకటనలు ఇవ్వడం,ప్రెస్‌మీట్లు నిర్వహిం చడం మాత్రమే కాదని, ప్రజల సాక్షిగా క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి, వాటిని పూర్తి చేసి చూపించడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శుక్రవారం

కొబ్బరికాయ కొట్టి ప్రారంభిం చిన పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతా నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.వరంగల్ నగరానికి రాబోయే 30 నుంచి 40 ఏళ్ల వరకు తాగునీరు, మురుగునీటి సమస్యలు తలెత్తకుండా దీర్ఘకాలిక ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగు తోందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో చేపట్టనున్న నేపథ్యంలో భవిష్యత్తులో మళ్లీ రోడ్లను తవ్వాల్సిన పరిస్థితి రాకుండా సమన్వయంతో పనులు చేపట్టాల్సిన అవసరం ఉ ందన్నారు.అదేవిధంగా నగర భవిష్యత్ తాగునీటి అవస రాలను దృష్టిలో పెట్టుకుని సుమారు రూ. 550 కోట్లతో 4 నుంచి 8 ఇంచుల పైప్‌లైన్ వ్యవస్థను విస్తరించే ప్రణాళిక ఉందని, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సామర్థ్యా న్ని కూడా పెంచి రాబోయే మూడు, నాలుగు దశాబ్దాల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వరంగల్ అభివృద్ధికి అవసరమైన పలు కీలక ప్రాజెక్టులను సాధించు కున్నామని ఎమ్మెల్యే తెలి పారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విమానాశ్రయం, తాగునీటి పైప్‌లైన్ విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులు ప్రత్యేక చొరవతో ముందుకు వస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అవస రమైన నిధులు, అనుమతుల విషయంలో సహకరిస్తున్నారని పేర్కొ న్నారు.గత పదేళ్ల పాలనకు, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరుగు తున్న అభివృద్ధికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతిపక్షాలు విమర్శ లకే పరిమితం కాకుండా నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచిం చారు.ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజల మధ్యకు వచ్చే నాయకులం తాము కాదని, ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రతిరోజూ రెండు డివిజన్లలో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తు న్నామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగంగా చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఎన్ని నిధులు ఖర్చు చేశామో లెక్కలతో సహా ప్రజల ముందుంచడానికి సిద్ధమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

## కాంట్రాక్టర్లు.. అధికారుల ఇష్టారాజ్యం..

### అభివృద్ధి పేరుతో రోడ్లు కాలువలు తవ్వడం.. గాలికి వదిలేయడం.. నెలలు గడుస్తున్నా.. అభివృద్ధికి నోచుకోక.. ఆ ప్రాంత వాసుల.. ప్రజల నరకయాతన..



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

నిర్మాణాలు చేపట్టడం మధ్యలో వదిలేయడం.. కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యం.. అధికారులు వాళ్లకు అండదండలుగా నిలుస్తుండ డంతో అభివృద్ధి పనులు అటుకెక్కుతున్నాయి. పనులు ప్రారంభించిన వెంటనే కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.. పదే పదే కాంట్రాక్టర్లకు అధికారులకు హెచ్చరిస్తున్నప్పటికీ ఫలితం ఉండడం లేదు. నియోజక వర్గంలోని అనేక ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకు స్థాపన జరుగుతున్నాయి గాని పనులు మాత్రం నత్తనడకగా సాగుతున్నాయి. అందుకు ఉదాహరణ.. హనుమకొండ లోని మచిలీ బజార్,కాపు వాడ, అలంకార్ కు వెళ్లే రాలిచెట్టి జంక్షన్ వద్ద కాంట్రాక్టర్లు రోడ్లు తవ్వారు. అభివృద్ధిని మరిచారు. దానికి తోడు జవాన్లు సైతం తమ ఇష్టానుసారంగా రోడ్లను తవ్వుతూ ఇంటి ఓనర్లను.. అందులో నివాసం ఉండే వారికి నరకం చూపిస్తున్నారు.

వెళ్లేం దుకు దారి లేక వాళ్లు పడు తున్న బాధలు అన్నీ ఇన్ని కావు.. రోజుకు రెండు డివిజన్లో అభివృద్ధి పనుల ప్రారంభం.. ప్రారంభించిన పనులు ఎందుకు ఆలస్యం అనే విషయం పట్ల స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారిం చాలి. పనులు ప్రారంభించి.. వాటి నిర్మాణాలపై చిత్తశుద్ధి కనబడటం లేదని స్థానిక ఎమ్మెల్యే పై విమర్శలు వస్తున్నాయి. తక్షణమే ప్రారంభి ంచిన అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ప్రజలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నారు. కాంట్రాక్టర్లు.. అధికారులు, వ్యవహరిస్తున్న ఇష్టా రాజ్యంపై ఉన్నతా ధికారులు దృష్టిస్తారించవలసిన అవసరం ఉంది..



## ఎరువుల సబ్సిడీని 64 శాతం పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం..

### తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి హర్షం

(ప్రత్యక్ష సాక్షి, హైదరాబాద్)


ప్రస్తుత 2026 – 27 రవి సీజన్ కు సంబంధించి ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులపై సబ్సిడీని 64 శాతం పెంచుతూ ఏకంగా రూ. 62.370 కోట్లు కేటాయించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల తెలంగాణ రైతు ఐక్యవేదిక ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో ఎరువులు, వాటి తయారీకి వాడే ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో రైతులపై ఆ భారం పడకుండా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని పెంచుతూ ఈ సాహసోపేత నిర్ణయం తీసుకోవడం అభినందనీయమనీ తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ సాగు పంటల ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్న ప్రస్తుత తరుణంలో సబ్సిడీని పెంచుతూ తీసుకున్న ఈ నిర్ణయం అన్నదాతలకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. రబీ సీజన్ వ్యవసాయ సాగు పంటలు ముమ్మరంగా సాగుతున్న ప్రస్తుత తరుణంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల తెలంగాణ రైతాంగానికి పెట్టుబడి భారం తగ్గి, వ్యవసాయ పంటల దిగుబడి పెరిగేందుకు ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెంచిన సబ్సిడీ ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు అందేలా చూడాలని, ఎరువుల కొరత రాకుండా కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటూ సకాలంలో



రైతులకు ఎరువులు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ ఆహార భద్రతకు వెన్నెముక్కైన అన్నదాతలకు అండగా నిలిచి రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, సకాలంలో ఎరువుల సబ్సిడీని పెంచిన కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతాంగం తరపున తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, ఊకల్ హవేలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నాగ సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి వారిని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదా లను స్వీకరించారు. ప్రజలందరూ సుఖసంతో షాలతో, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని.. స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.

## పెద్దపెల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను..

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ప్రభుత్వ విప్ , పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు, శుక్రవారం సుల్తానాబాద్ పురపాలక సంఘం పరిధిలో ఏడవ వార్డులో యాదవ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం రూ. 10 లక్షల నిధులతో స్థానిక నాయకులతో కలిసి విజయరమణ రావు భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్,,ప్రజాప్రతినిధులు యాదవ సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేసిన కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డ్ లో శు క్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల ను కౌన్సిలర్ కందునూరి సమతా కుమారు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జిపిఓ మహేందర్, వార్డ్ బిల్ కలెక్టర్ కుమార్, బి ఎల్ ఓ పొన్నం రజిత పలువురు పాల్గొన్నారు.




# అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత.. సామాజిక భద్రతకు భరోసా..



**శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన చేయూత పింఛన్ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమ అగర్వాల్, ఆర్డీవో బి.కుమారి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఇతర ప్రజాప్రతినిధులు అందజేశారు. అర్హులైన ప్రతి వితంతువు, ఒంటరి మహిళకు, దివ్యాంగులకు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన పేదలకు అండగా నిలుస్తోందని, పింఛన్ ద్వారా లబ్ధిదారులకు నెలవారీ ఆర్థిక సహాయం అందడం వారి జీవనానికి భరోసానిస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, డి ఆర్ డి ఓ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, ఎంపీడీవోలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వివిధ గ్రామాల సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా.. పేదల సంక్షేమానికి పెద్దపీట..

## మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల భారం ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, చేయూత పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నా మని తెలిపారు. ఈ పథకాల కోసం ప్రభుత్వం ఏటా సుమా రు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు.

లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల ను లబ్ధి దారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అంద జేశారు..ఈ సందర్భంగా శాసన సభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఊరటనిచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కేటగిరీల్లో 4.50 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేయడం అభినం దనీయమని పేర్కొన్నారు. లింగాల ఘనపూర్ మండలా నికి పాత పింఛన్లకు అదనంగా 758 కొత్త పింఛన్లు మంజూర య్యాయని, వీటి ద్వారా నెలకు సుమారు రూ.17 లక్షల మేర లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో మొత్తం 45 లక్షల మందికి పైగా చేయూత పింఛన్లు అందిస్తున్నామని, ఇందుకోసం ఏటా రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు.తెల్లరేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీకి ఏటా రూ.13,500 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.40 వేల కోట్లు, రైతుభరోసాకు రూ.18 వేల కోట్లు, ఉచిత విద్యుత్‌కు రూ.14 వేల కోట్ల మేర ప్రభు త్వం వ్యయం చేస్తోందని వివరించారు. ఆర్థిక ఒత్తిళ్లు, అప్పుల చెల్లింపులు కొన సాగుతున్నప్పటికీ సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు చేయడం.. ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా నాగుల చవితి వేడుకలు..

**ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలో శుక్రవారం నాగుల చవితి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు, నాగుపాము పుటల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు, పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఆవరణలో గల సాంబశివ దేవాలయంలో అర్చకులు పారువెళ్ళా రమేష్ శర్మ దంపతుల చే ప్రత్యేక పూజలు చేయించి పుట్టలో పాలు పోయించారు, నాగుల చవితి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి,



# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్ బండి స్వామి..



**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం సర్పంచ్ బండి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రోజువారీ హాజరు, చదువుల పురోగతిపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని, పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల చదువులు, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అండర్ - 14 రగ్బీ ఆటలో పోటీలలో పాల్గొన్న విద్యార్థి దుద్దుల దయాకర్

**పల్నాడు, ప్రత్యక్ష సాక్షి ప్రత్యేక ప్రతినిధి**

పల్నాడు జిల్లా పెదకూర పాడు నియోజకవర్గం క్రోసూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జాతీయస్థాయి పోటీలకు క్రోసూరు విద్యార్థి పాల్గొనడం జరిగింది జాతీయస్థాయిలో జరిగినటువంటి అండర్ - 14 రగ్బీ ఆటలో పోటీలలో ఉన్నత పాఠశాల విద్యార్థి దుద్దుల దయాకర్ రాజధాని ఢిల్లీలో జరిగిన పంజాబ్ ఆంధ్రప్రదేశ్ జట్ల మధ్య జరిగినటువంటి పోటీలలో జాతీయస్థాయిలో పాల్గొని రావడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానో పాధ్యాయులు బాబురావు

శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానఉపాధ్యా యులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బాబురావు పాఠశాల పీడి శ్రీమహా నరసింహారావు ప్రత్యేకంగామండలఆరోగ్యవిస్తరణ అధికారి శిఖా శాంసన్ విద్యార్థినిఅభినందించారు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ రామాంజనేయులు నాగరాజువిద్యార్థిని అభినందించారు.




# బాలలే రేపటి సమాజ నిర్మాతలు..

## చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

## ఐపీఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.. ఆటపాటలతో అలరించిన చిన్నారులు






**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

బాలలే రేపటి సమాజ నిర్మాతలని సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్వప్న కాలనీలో గల ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతినిపురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలు, రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. బాలలే దేశానికి విలువైన సంపద అని, నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ, సృజనాత్మకత దాగి ఉంటాయని, వాటిని గుర్తించిప్రోత్సహించినప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తల్లిదండ్రులకు, ఉ పాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఆటపాటలు, వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు. రంగురంగుల రంగవల్లులు వేస్తూ తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారుల కేరింతలు, ఉత్సాహంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థుల ఆనందోత్సాహాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, వ్యాయామఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని రైతు మృతి..

## కారు డ్రైవర్ నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణం..



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

జల్లపల్లి ఆబాది గ్రామానికి చెందిన రైతు మరియు పాల వ్యాపారి మహమ్మద్ సలీం (53) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఆయన తన గ్లామర్ బైక్ (MH26-AP-5517)పై కొల్లూరులోని తన పొలానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోతంగల్ నుండి బీర్కూర్ వైపుకు అతివేగంగా, నిర్లక్ష్యంగా వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు (TS02-FF-6188) డ్రైవర్ హలీం (40, బోధన్) బైక్‌ను వెనుక నుండి ఢీకొట్టాడు. ఈ ఢీకొనడంతో సలీం తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు..

# శ్రీరాంలైఫ్ ఇన్సూరెన్స్ నిర్ణయం అభినందనీయం : మాజీ ఎమ్మెల్యే మధూకర్



**టి సత్యనారాయణ గౌడ్, ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

పిల్లల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడి చదివించే కన్నవారి కలలకు సాకారం చేకూర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్,అన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని ముత్యాలమ్మవాడకు చెందిన మేడిపల్లి అక్షిత పదో తరగతిలో మండల టాపర్‌గా నిలువడంతో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మంజూరైన రూ.10వేల చెక్కును ఆయన శుక్రవారం వారి నివాసంలో అందజేసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులను ప్రోత్సహించేలా శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పదో తరగతి విద్యార్థులు రాష్ట్ర స్తాయిలో అత్యధిక మార్కులు సాధిస్తే రూ.5లక్షలు, రెండో స్తానంలో నిలిస్తే రూ3లక్షలు, జిల్లా టాపర్‌కు రూ.2లక్షలు, నియోజకవర్గ టాపర్‌కు రూ.1లక్ష , మండల టాపర్‌కు రూ.10వేలు బహుమతిగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈనాడు అనేక మంది విద్యా వైద్యానికే ఎక్కువగా ఖర్చు చేస్తూ అణగారి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ పేద విద్యార్థుల భవిష్యత్ కోసం తీసుకుని నిర్ణయం చాలా గొప్పదని, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని మేడిపల్లి అంకిత తల్లి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సంబంధించిన సంస్థ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బురి వంశీ. తదితరులు పాల్గొన్నారు

# ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన వరంగల్ సీపీ ఎన్.శ్వేత ఐపీఎస్..

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపీఎస్ శుక్రవారం ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహిం చారు.ఐనవోలు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీ కి పోలీసు అధికారులు పూల మొక్కలను అందించి స్వాగతం పలుకగా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ కొబ్బరి మొక్కను నాటారు అనంతరం పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల వివ రాలు,నిర్వహణకు సంబంధిం చిన రిజిస్టర్లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలు,పని తీరుపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడు తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ఫిర్యా దులపై తక్షణమే స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలని, సూచించారు ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి పవిత్ర పుణ్యక్షేత్రము ఉన్న కారణంగా, ఇక్కడికి వచ్చే భక్తుల మనోభావాలను, ఆచారాలను, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ భక్తులకు అసౌకర్యం కలగ కుండా, పోలీసు శాఖ ప్రతిష్ట ను కాపాడుకుంటూ, భక్తులకు, మెరుగైన సేవలు అందించాలని సూచించారు.సిబ్బంది వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించా లని, ప్రతిరోజు క్రమం తప్ప కుండా వ్యాయామం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామునూరు ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సీఐ సంతోష్, ఐనవోలు ఎస్ఐ అశోక్, సంగెం ఎస్ఐ వంశీ కృష్ణ, పర్వతగిరి ఎస్ఐ రాజ్ కుమార్ ఐనవోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇట్లు అర్జున'కు ఘన స్వాగతం..

## ఉత్సాహంగా పాల్గొన్న ఎ.ఎం.ఆర్. అధికారులు, ఉద్యోగులు

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

ఎ.ఎం.ఆర్. గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆల్తూరి మహేష్ కుమార్ రెడ్డి గారి చిన్న కుమారుడు ఆల్తూరి సాయి అనీష్ రెడ్డి హీరోగా నటించిన తొలి చిత్రం 'ఇట్లు అర్జున' శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ సందర్భంగా మంథనిలో సినిమా విడుదల వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.ఎ.ఎం.ఆర్. తాడిచెర్ల కోల్ బ్లాక్-1 ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంథనిలోని ఎస్.ఆర్. సినిమా థియేటర్ వద్ద ప్రత్యేక వేడుకలు ఏర్పాటు చేశారు. హీరో ఆల్తూరి సాయి అనీష్ రెడ్డి భారీ ఫోటో కటౌట్ ఏర్పాటు చేయడంతో పాటు డీజే సౌండ్స్, బాణాసంచా కాల్పులతో సందడి నెలకొంది. భారీ ఊరేగింపు నిర్వహిస్తూ అభిమానులు, ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా సినిమా విడుదల వేడుకల్లో పాల్గొన్నారు.తొలి సినిమాతోనే హీరోగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆల్తూరి సాయి అనీష్ రెడ్డికి మద్దతుగా ఏఎంఆర్ సంస్థకు చెందిన అధికారులు, ఉ ద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సినిమా విడుదలను పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు మంథనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఎన్. మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, అడ్మిన్ జనరల్ మేనేజర్ వెంకట్, సర్వే డీజీఎం శేషావతారం, జీఎం మెకానికల్ విశ్వ ప్రసాద్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు, పిట్ ఇంజనీర్ కిషన్, సర్వే డీజీఎం సరోత్తమ్‌తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



# పిల్లలకు కొత్త నైపుణ్యాలు నేర్పిద్దాం



ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ఉన్న మనతోపాటుగా ప్రపంచమంతా ఉరుకులు పరుగులతో కూడిన జీవితంలో సతమతమవుతున్నాం. కెరీర్, ఉద్యోగం, వ్యాపారం ఇలా కారణాలేమైనా వాటిని అందుకునే క్రమంలో పిల్లల పట్ల ఒకింత నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తూనే ఉన్నాం. వాళ్లే స్వయం శక్తితో ఎదుగుతారనే భరోసా కావొచ్చు. ప్రతిదీ నేర్చుకుంటారనే నమ్మకమైనా ఉండొచ్చు. ఇంటిల్లిపాదీ ఇలా ఉరుకులు పరుగులు తీస్తున్న క్రమంలో పిల్లల చదువు, పెంపకం, ఆరోగ్యం ఇలా అనేక అంశాలు ప్రభావితం అవుతూనే ఉన్నాయి. తల్లిదండ్రులు బిజీగా గడుతున్న సమయంలో పిల్లలు మొబైల్‌ఫోన్లకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారుతున్నారు. ఏదో కొద్దిసేపైతే ఫర్వాలేదు. ఖాళీ దొరికినప్పుడల్లా ఫోన్లతో వాళ్లు కూడా గడిపేస్తుండటం నేడు అన్నిచోట్లా చూస్తున్నాం. ఫోన్ లేదా టీవీలకు పిల్లలు అతుక్కుపోవటం కొంచెం ఆందోళన కల్గించే విషయమే. ఫలితంగా రొటీన్ పనుల చట్రంలో ఇరుక్కుపోయి స్థూలకాయులు, మందమతులుగా పిల్లలు మారిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడ ఎవ్వరినీ నిందించాల్సిన అవసరం లేదు.

నేటి రోజుల్లో ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుండటం తెలిసిందే. లేనిపక్షంలో కుటుంబ జీవనం గడవటం కష్టమవుతోంది. ఈ క్రమంలో పిల్లల పెంపకం విషయంలోనూ కాసింత ఓపిగ్గా తల్లిదండ్రులు కొంత శ్రద్ధ తీసుకుని వారిని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. తాము బిజీగా ఉంటున్నామనే పేరుతో పిల్లల పెంపకం, వారి జీవన విధానాన్ని గాలికొదిలేస్తే ఆ ప్రభావం వారి పెంపకం, వృద్ధి, వికాసంపై కూడా పడుతుంది. ప్రతిరోజూ ఎంతోకొంత సమయం పిల్లలకు కేటాయిస్తే వారి ఇబ్బందులు, సమాజపరంగా ఎదుర్కొంటున్న సమస్యలు, చదువుపరంగా కావాల్సిన అవసరతలు తెలుసుకుని పరిష్కరించటానికి అవకాశం ఉంటుంది. మరికొన్ని రోజుల్లో వేసవి సెలవులు రాబోతున్నాయి. ఈ సెలవుల్లో తమ పిల్లల ఆసక్తులను తెలుసుకుని, గమనించి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదోఒక కొత్త నైపుణ్యాలను నేర్పిస్తే వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే అవకాశం ఉంటుంది.

నైతిక విలువలు : పిల్లలకు నీతికథలు, సూక్తులు, జాతీయాలు, మంచిచెడు గురించిన విచక్షణ గురించి సవివరంగా తెలియజేయాలి. ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? కుటుంబంలోని పెద్దల పట్ల ఎలా ఉండాలనేది తెలియజేయాలి.

స్వయంగా నేర్చుకోవాలి : చిన్న కుటుంబాలు కావటంతో సమయంలేక పిల్లలకు ఫోన్లు ఇచ్చేస్తున్నాం. వారు యాంత్రిక జీవితానికి అలవాటు పడుతున్నారు. స్వతంత్రంగా ఆలోచించే శక్తి ఉండటం లేదు. యానిమేటెట్ లోకమే నిజమనుకునే పరిస్థితి ఉంది. ఇలా కాకుండా వారితో మమేకమై కొత్త విషయాలు నేర్పించాలి.

సృజనాత్మకత : పిల్లల్లో ఆల్‌రౌండ్ అభివృద్ధి చెందాలంటే వారి వయస్సుకు సరిపడినంత ఆలోచనా శక్తిని పెంపొందించాలి. తార్కికంగా ఆలోచించేలా ప్రోత్సహించాలి. సృజనాత్మకను తట్టి లేపాలి. కష్టం, సుఖం, లాభం, నష్టం, ఆనందం, దు:ఖం, గెలుపు, ఓటములు అనే నిజ జీవితాన్ని పరిచయం చేయాలి.

బాధ్యతను గుర్తుచేయాలి : కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల పాత్రల గురించి తెలియజేయాలి. వారి పట్ల ఎలా నడుచుకోవాలో వివరించాలి. క్రమశిక్షణగా ఉంటే ఒనగూరే ప్రయోజనాలు, లోపిస్తే వచ్చే దుష్పరిణామాలు తెలపాలి. ఏరోజు పాఠాలు అదేరోజు చదివేయటం, హోంవర్కులు పూర్తిచేయటం వంటివి ప్రోత్సహించాలి. దైనందిన కార్యక్రమాల్లో అలసత్వం ప్రదర్శించకుండా చూడాలి.

విచక్షణ పెంపొందించాలి : జీవితం అంటే అన్ని కల గలిపిన నిజ ప్రపంచమని పిల్లలకు తెలియజేయాలి. బయటా లేదా ఇంట్లో ఉన్న పెద్దవారితో పిల్లలను మాట్లాడించాలి. తద్వారా పిల్లలు జ్ఞానవంతులు అవటమే కాకుండా భాషా సంపదను కూడా వృద్ధి చెందించే వారవుతారు.

మానసిక వికాసం : పిల్లలు నేడు ప్రధానంగా ఎదుర్కొనే సమస్యల్లో మేధా సంపత్తిలోపం ఒకటి. దీని కోసం ఆటలు ఆడించాలి. చదరంగం (చెస్), చిన్న చిన్న గణిత ప్రశ్నల సాధన, ఏక చలరాశిలో సమీకరణల సాధన, చతుర్విద ప్రక్రియల మీద సాధన, గణన సామర్థ్యం అత్యంత ఆవశ్యమైంది. వీటిని నేర్పటం ద్వారా పిల్లలో ఆలోచనా శక్తి మెరుగుపడుతుంది.

తార్కికశక్తి పెరుగుదల : పిల్లలకు తర్కపరమైన జ్ఞానాన్ని వృద్ధి చెందేలా కృషిచేయాలి. సుడోకో, పదకేళి, పద చదరాలు, సంఖ్యా చదరాలు, పొడువు, విడుపులను నేర్పించటం ద్వారా వారికి తార్కిపరమైన ఆలోచనాశక్తి పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎదురయ్యే ఎంత పెద్ద సమస్యకైనా తార్కిక ఆలోచనా శక్తి దాని ద్వారా పరిష్కరించుకునే సామర్థ్యం అభివృద్ధి చెందుతుంది.

వృత్తాలతో పరికరాలు : ఇంట్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులతో అందమైన కళాకృతులను రూపొందించటం నేర్పించాలి. పగిలిన గాజులతో దండలుగా తయారుచేయడం, చరవాణిలకు స్టాండులను తయారు చేయటం, అట్టముక్కలతో చిన్న ఆకారాలను గణిత నమూనాలను చేయించటం మంచిది.

ఉద్వేగాల నియంత్రణ : జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కోవటానికి ప్రధానంగా మన పిల్లల చేత వైకుంఠపాళీ ఆటను ఆడించటం మంచిది. తద్వారా వారికి గెలుపు ఓటములపై అవగాహన, కష్టం ఎదురైనప్పుడు నిలదొక్కుకోగలిగిన శక్తి, నష్టం ఎదురైనప్పుడు తట్టుకునే ధైర్యం, జీవితంలో ఏదైనా సాధించాలనే ఆసక్తి పెంపొందుతుంది.

శ్రమించే అలవాటు : శ్రమ జీవనాన్ని చిన్నతనం నుంచి అలవాటుగా మార్చాలి. పది సంవత్సరాల దగ్గర పడిన పిల్లలకు వారి దైనందిన కార్యక్రమాలను వారే చేసుకునేలా ప్రోత్సహించాలి. కౌమార దశలోని పిల్లలను అవసరమైతే బయట పనులకు పంపించటం ద్వారా మంచిచెడూ విచక్షణ తెలుస్తుంది. బయట పనులకు పంపటానికి వీలుకాని సందర్భంలో ఇంట్లో తోట పెంపకం పనులనైనా నేర్పాలి. తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండటంతోపాటుగా ప్రకృతిలో మమేకమవుతారు.

కళలపై ఆసక్తి : సంగీతం, చిత్రలేఖనం, నాట్యం, కవిత్వం, శిల్పనిర్మాణం వంటి వాటిలో శిక్షణ ఇప్పించాలి. చక్కని దస్తూరి కోసం చేతిరాత నేర్పించటం, పఠన అవగాహనపై చందమామ, ఇతర కథలను చదివించటం మేలు.

స్వీయ రక్షణ : స్వీయ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇప్పించటం ద్వారా మానసిక ఆందోళనలు తగ్గుతాయి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటి క్లాసులకు సైతం హాజరుకావొచ్చు.

# దోమలు పరార్!



వర్షాకాలం మొదలు కాబోతున్నది. వర్షాలతోపాటే దోమల బెడద పెరగనున్నది. వాటితో వ్యాధుల ముప్పు కూడా రాబోతున్నది. ఈ క్రమంలో బాల్కనీ, టెర్రస్‌పై కొన్నిరకాల మొక్కలను పెంచుకుంటే.. దోమలతో ఇబ్బంది తప్పుతుంది.

%వేప: ఎన్నో ఔషధ గుణాలు కలిగిన వేప.. సహజసిద్ధమైన పురుగుమందుగా పనిచేస్తుంది. ఇప్పటికీ ఊళ్లలో దోమలు, క్రిమికీటకాలను తరిమేసేందుకు వేపాకులను కాల్చి.. పొగబెడుతుంటారు. వేపనూనెతోనూ దోమలను తరిమికొట్టొచ్చు. కాబట్టి, మీ పెరటి తోటలో ఓ వేప మొక్కను నాటండి. ఇప్పుడు 'బోన్సాయ్' రూపంలోనూ వేప చెట్లు పెరుగుతున్నాయి. వాటిని బాల్కనీలో పెంచుకోండి.

లావెండర్: ఈ మొక్కల వాసన చాలా ఘాటుగా ఉంటుంది. దోమలను తరిమేస్తుంది. ఇంటి గుమ్మం, కిటికీల దగ్గర లావెండర్ మొక్కలను పెంచితే.. ఇంటికి కొత్త అందం రావడంతోపాటు దోమల బాధ కూడా తప్పుతుంది.

తులసి: వీటి ఆకుల నుంచి సుగంధమైన, ఘాటు వాసనలు వస్తాయి. ఇవి మనిషికి ఆరోగ్యాన్ని అందిస్తే.. దోమలకు అసహ్యంగా ఉంటాయి. అందుకే.. తులసి మొక్క ఉన్నచోట దోమలు వృద్ధిచెందవు. ఓ తులసి మొక్క పెంచడం వల్ల.. ఇల్లు మొత్తం ఔషధ గుణాలతో కూడిన గాలి వ్యాపిస్తుంది. ఆరోగ్యానికీ మేలుచేస్తుంది.

బంతి మొక్క: ఈ మొక్క నుంచి వచ్చే ఘాటు వాసనలు కూడా.. దోమల నిరోధకంగా పనిచేస్తాయి. దోమల మందుల్లోనూ బంతిపూల తైలాలను వాడతారు. అందుకే ఇంట్లో బంతి మొక్క పెంచడం చాలా ఉపయోగకరం.

నిమ్మగడ్డి: దోమలను తరిమికొట్టడంలో నిమ్మగడ్డి అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే 'సిట్రోనెల్ల ఆయిల్'.. దోమల నివారణలో ముందుంటుంది. అందుకే.. దోమల మందుల్లోనూ ఈ నూనెను వాడుతారు. ఈ మొక్క ఆకులను కొద్దిగా నూరి.. ఆ వాసన ఇంట్లో వ్యాపించేలా చేస్తే.. దోమలు పారిపోతాయి.

# క్యాల్షియం లోపం.. ఆమెకు శాపం



వయసు పెరుగుతున్న కొద్దీ సాధారణంగానే అందరిలో క్యాల్షియం తగ్గుతుంది. దీంతో ఎముకలు బలహీనపడి,పటుత్వం కోల్పోవడం కూడా సహజమైన విషయమే. కాకపోతే ఈ సమస్య ఒకప్పుడు 60 ఏళ్లు దాటిన వారిలో కనిపించేది. ఈ మధ్యకాలంలో మాత్రం చిన్న వయసులోనే.. ముఖ్యంగా స్త్రీలలో ఎముకలు బలహీనంగా మారి కీళ్ల నొప్పులు, నడుం నొప్పి, అలసట వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, వ్యాయామం చేయకపోవడం, సూర్యరశ్మికి దూరంగా ఉండటం, క్యాల్షియం లోపం తదితర కారణాల వల్ల మహిళల్లో ఎముకలు బలహీన పడుతున్నాయి. దీన్నే బోన్‌లాస్ లేదా బోలు ఎముకల వ్యాధి అంటారు. బోన్‌లాస్ వ్యాధి రావడానికి గల ప్రధాన కారణాలు, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్స పద్ధతులు మొదలైన అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

ఎముకలు వాటి సాంద్రతను కోల్పోయి పటుత్వం తగ్గిపోతుంది. దీనినే 'బోలు ఎముకల వ్యాధి' లేదా 'బోన్‌లాస్' అంటారు. వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అనికూడా అంటారు. ఈ వ్యాధి పురుషుల కంటే స్త్రీలలోనే అధికంగా కనిపిస్తుంది. మహిళల్లో బోలు ఎముకల వ్యాధి సాధారణంగా సంభవించే వ్యాధిగా పరిగణిస్తారు. దీనికి కారణం రుతుస్రావం ఆగిపోవడం వల్ల హార్మోన్లలో కలిగే మార్పులు. ఎముకలు వాటి సాంద్రతను కోల్పోయి రంధ్రాలమయమై స్పాంజిలా తయారవుతాయి. ఇలా బలహీనపడిపోయిన ఎముకలు పటుత్వం కోల్పోయి విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. ఆస్టియోపొరోసిస్ వ్యాధి రెండు రకాలు. ఒకటి ప్రైమరీ ఆస్టియోపొరోసిస్, రెండోది సెకండరీ ఆస్టియోపొరోసిస్.

ప్రైమరీ ఆస్టియోపొరోసిస్: రోగికి ఎలాంటి ఇతర వ్యాధులు లేకున్నా వచ్చే బోన్‌లాస్ వ్యాధిని ప్రైమరీ ఆస్టియోపొరోసిస్ అంటారు. ఇది ఎముక ఏర్పడటం తగ్గిపోవడం, రిసార్పషన్ వల్ల వస్తుంది. ప్రైమరీ ఆస్టియోపొరోసిస్ వ్యాధిని%% 'పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్', 'సెనైల్ ఆస్టియోపొరోసిస్' అని రెండు రకాలుగా విభజించారు.

1. పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్: ఈ వ్యాధి స్త్రీలలో అధికంగా కనిపిస్తుంది. పోస్ట్ మెనోపాజ్ అంటే మహిళల్లో రుతుస్రావం ఆగిపోవడం. ఈ దశలో కలిగే హార్మోన్ల మార్పిడి వల్ల బోన్ రిసార్షన్‌కు గురవుతుంది. ఫలితంగా క్యాల్షియం ఎముకలలో నుంచి శరీరంలోకి వచ్చేసి ఎముకలు బలహీనపడతాయి. అంటే ఎముకల్లో ఉన్న క్యాల్షియం నిలువలు తగ్గిపోతాయన్నమాట. సాధారణంగా మహిళల్లో 50 ఏళ్లు దాటుతున్న సమయంలో ఈ దశ మొదలవుతుంది. ఈ వయసులోనే పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్ వ్యాధి వచ్చే అవకాశాలు అత్యధికం. ఈ మధ్యకాలంలో కొందరు మహిళలు 50 ఏళ్లలోపే పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్‌కు గురవుతున్నారు.

కారణాలు: ఈ మధ్యకాలంలో 78 శాతం మహిళల్లో 50 ఏళ్ల వయసులోపే ఆస్టియోపొరోసిస్ (బోలు ఎముక వ్యాధి), ఆర్థరైటిస్ (కీళ్లనొప్పులు) సమస్యలకు గురవుతున్నారు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది స్త్రీలు తమ ఆరోగ్య సంరక్షణపై దృష్టిపెట్టకపోవడం. రెండోది 45- 50 ఏళ్ల మధ్య వయసులోనే రుతుక్రమం ఆగిపోవడం. సాధారణంగా ఈ వయసులో ఈస్ట్రోజన్స్ (స్త్రీల లైంగిక హార్మోన్లు) తగ్గిపోతుంటాయి. ఫలితంగా మెనోపాజ్‌కు దగ్గరవుతున్న (రుతుక్రమానికి దూరమవుతున్న) మహిళల్లో ఎముకలు పటుత్వం కోల్పోయి, బలహీనమవడం తీవ్రమవుతుంది. కొంతమందిలో మాత్రం మెనోపాజ్‌తో సంబంధం లేకుండానే నడివయసులో వివిధ కారణాల వల్ల బోలు ఎముక వ్యాధి వస్తుంటుంది. దానికి కారణాలు%%

శరీరంలో క్యాల్షియం తగ్గిపోవడం. డి- విటమిన్ లోపం. తినే ఆహారంలో పోషక విలువలు లేకపోవడం. వ్యాయామం చేయకపోవడం. మద్యపానం, ధూమపానం అలవాట్లు. నియంత్రణలేని థైరాయిడ్, మధుమేహం.

అధికంగా స్టెరాయిడ్స్ వాడటం, ఫిట్స్‌కు యాంటి ఎపిలెప్సి మందులు అధికంగా వాడటం.

2. సెనైల్ ఆస్టియోపొరోసిస్: సెనైల్ ఆస్టియోపొరోసిస్ వ్యాధి వయసుతో ముడిపడి ఉంటుంది. ఇది స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ వస్తుంది. సాధారణంగా మనిషి పుట్టినప్పటి నుంచి వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో ఎదుగుదల ఉంటుంది. ఇది 30 ఏళ్ల వరకు ఉంటుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. ఎముకలు పటిష్ఠంగా ఎదగాలంటే అందుకు సరిపడా డి-విటమిన్, క్యాల్షియం కావాలి. మనం తినే ఆహారం ద్వారా క్యాల్షియం లభిస్తుంది. డి- విటమిన్ సూర్యరశ్మి ద్వారా అధికంగా దొరుకుతుంది. అయితే, 70 ఏళ్ల వయసు వచ్చేసరికి బోన్ ఫార్మేషన్ (ఎముక ఏర్పడే క్రమం) తగ్గిపోతుంది. దీంతో ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. ఫలితంగా 70 ఏళ్ల దాటిన వారిలో ఆస్టియోపొరోసిస్ రావడం సహజం.

పీక్ బోన్ మాస్‌తో: సెనైల్ ఆస్టియోపొరోసిస్, పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరాసిస్ సమస్యలను అధిగమించాలంటే 'పీక్ బోన్ మాస్' అనేది చాలా కీలకం. పీక్ బోన్ మాస్ అంటే ఎముకల సాంద్రత గరిష్ఠ స్థాయికి చేరుకోవడం. స్త్రీలు, పురుషులు ఇద్దరిలోనూ వయసు పెరిగే కొద్దీ ఎముకలు ఎదుగుతుంటాయి. వాటి నిర్మాణం బలపడుతుంది. 30 ఏళ్ల నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే 30 ఏళ్ల వయసు వరకు ఎముకల్లో క్యాల్షియం నిల్వలు అధిక మొత్తంలో డిపాజిట్ అవుతుంటాయి. అందుకే ఈ వయసులో ఏర్పడిన ఎముకల ఎదుగుదలను బ్యాంక్ డిపాజిట్‌లా భావిస్తారు. దీనివల్ల ఏర్పడిన ఎముకల పటుత్వం మహిళల్లో మెనోపాజ్ తర్వాత, పురుషుల్లో 70 ఏళ్ల దాటిన తర్వాత ఏర్పడే ఆస్టియోపొరోసిస్ సమస్యను అధిగమిస్తుంది. అంటే సెనైల్ దశలో బోన్ ఫార్మేషన్ తగ్గిపోయినప్పుడు పీక్ బోన్ మాస్ ఉపయోగపడుతుంది అన్నమాట. దీనివల్ల ఆస్టియోపొరోసిస్ బాధ నుంచి తప్పించుకోవచ్చు. పీక్ బోన్ మాస్ ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

1. పౌష్టికాహారం, 2. శారీరక శ్రమ, 3. జన్యుపరమైన కారకాలు, 4. గొనాడల్ యాక్టివిటీస్.. అంటే కొన్ని రకాల హార్మోన్ల పనితీరు.

పీక్ బోన్ మాస్ సమృద్ధిగా ఉండాలంటే: వయసు పెరిగేకొద్దీ ఎముకల్లో క్యాల్షియం నిల్వలు అధిక స్థాయిలో జమ అవుతుంటాయి. అతి తక్కువ స్థాయిలో విత్‌డ్రా అవుతాయి. 30 ఏళ్ల వరకు ఇలా జరుగుతుంది. ఆ తర్వాత ఎముకల్లో క్యాల్షియం జమ కావడం క్రమంగా తగ్గుతుంది. విత్‌డ్రా కావడం పెరుగుతుంది. ఎముకల్లో క్యాల్షియం నిల్వలు అధికంగా ఉండాలంటే బాల్య దశ నుంచే పౌష్టికాహారం, సరిపడా క్యాల్షియం అందించే ఆహారంతోపాటు చర్మానికి సూర్యరశ్మి తగిలేలా పిల్లలను రోజూ ఎండలో కనీసం 20 నిమిషాల పాటు ఉంచాలి. దీనివల్ల విటమిన్- డి సమృద్ధిగా లభిస్తుంది. వీటితోపాటు శరీరానికి మంచి వ్యాయామం కల్పించే ఆటలు ఆడిపించాలి. ఫలితంగా 30 ఏళ్లు వచ్చేటప్పటికి వారిలో పీక్ బోన్ మాస్ సమృద్ధిగా ఏర్పడుతుంది. అయితే, సాధారణంగా మహిళల్లో ఈ 'పీక్ బోన్ మాస్' తక్కువగా ఉంటుంది. అందుకే వారు చిన్నతనం నుంచే పౌష్టికాహారంపై ఎక్కువగా దృష్టిపెట్టాలి.

సెనైల్ ఆస్టియోపొరోసిస్ లక్షణాలు: ఇది నిశ్శబ్ద మహమ్మారి (సైలెంట్ ఎపిడెమిక్). ఎముకలు విరిగే వరకు తెలియదు. వెన్నుపూస వంగిపోతుంది.

రోగి ఎత్తు తగ్గిపోతుంది. సెకండరీ ఆస్టియోపొరోసిస్. కొన్ని రకాల జబ్బుల కారణంగా వచ్చే బోలు ఎముకల వ్యాధిని 'సెకండరీ ఆస్టియోపొరోసిస్' అంటారు. లుకేమియా, డయాబెటిస్, ఉదరకుహర వ్యాధి, హైపర్ థైరాయిడిజం, మూత్రపిండ వ్యాధి, అనోరెక్సియా, ఆస్టియోజెనెసిస్, సిస్టిక్ ఫైబ్రోసిస్ వంటి వ్యాధులతో బాధపడే వారికి సెకండరీ ఆస్టియోపొరోసిస్ వచ్చే అవకాశాలు ఎక్కువ. ఈ వ్యాధి పిల్లల్లోనూ కనిపిస్తుంది. పిల్లల్లో కనిపించే దాన్ని 'జువెనైల్ ఆస్టియోపొరోసిస్' అని పిలుస్తారు.

నిర్ధారణ పరీక్షలు: ఆస్టియోపొరోసిస్‌ను గుర్తించేందుకు ముందుగా రోగి ఆరోగ్యస్థితిపై వైద్య పరీక్ష చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారి కుటుంబలో ఎవరికైనా ఈ వ్యాధి ఉందా అనే విషయం తెలుసుకోవాలి. అనంతరం రోగికి 'డెక్సా స్కాన్' ద్వారా ఏ రకమైన ఆస్టియోపొరోసిస్ వచ్చిందో కచ్చితంగా నిర్ధారించవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఈ వ్యాధిని టి-స్కోర్ ద్వారా నిర్ధారిస్తారు.

టి- స్కోర్ ప్లస్ 1 నుంచి మైనస్ 1 మధ్యలో ఉంటే అది నార్మల్. వ్యాధి లేనట్టు. టి- స్కోర్ మైనస్ 1 నుంచి మైనస్ 2.5 మధ్యలో ఉంటే ఆస్టియోఫీనియా ఉన్నట్టుగా పరిగణిస్తారు. ఈ దశలోని రోగులకు సులభంగా చికిత్స చేయవచ్చు.

టి- స్కోర్ మైనస్ 2.5 కంటే తక్కువగా ఉంటే వారికి ఆస్టియోపొరోసిస్ వ్యాధి ఉన్నట్టు. టి- స్కోర్ మైనస్ 2.5 కంటే తక్కువగా ఉండి రోగిలో బోన్ ఫ్రాక్చర్ ఉంటే దాన్ని సివియర్ ఆస్టియోపొరోసిస్‌గా పరిగణిస్తారు. అంటే వ్యాధి తీవ్ర దశకు చేరినట్టుగా భావించవచ్చు.

ముందస్తు జాగ్రత్తలు: వయసుకు సరిపడా క్యాల్షియం తీసుకోవాలి. సరిపడా విటమిన్- డి కోసం 20 25 నిమిషాలపాటు చర్మానికి సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తగినంత వ్యాయామం చేయాలి. లక్షణాలు కనిపించిన వెంటనే సకాలంలో వైద్యులను సంప్రదించాలి. 40 ఏళ్ల దాటిన మహిళలు క్రమం తప్పకుండా ఎముకల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

చికిత్స పద్ధతి: పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్ రోగులకు హార్మోనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ (హెచ్ఆర్‌టీ) ద్వారా చికిత్స అందిస్తారు. ఇదికాకుండా పారా థైరాయిడ్ హార్మోన్ ద్వారా కూడా చికిత్స అందించవచ్చు. ఈ చికిత్స పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్‌తో పాటు సెనైల్ ఆస్టియోపొరోసిస్ రోగులకు సైతం ఇవ్వవచ్చు. ఈ చికిత్సలో ఇచ్చే హార్మోన్ల వల్ల ఎముక నుంచి క్యాల్షియం బయటకు పోకుండా అడ్డుకోవడం జరుగుతుంది. ఫలితంగా ఆస్టియోపొరోసిస్‌ను నియంత్రించవచ్చు. ఇది నిశ్శబ్ద మహమ్మారి కాబట్టి, వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి. జీవన విధానంలో ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవడం ద్వారా ఆస్టియోపొరోసిస్ ముప్పు తప్పించుకోవచ్చు.

ఇలా మొదలవుతుంది: ఎవరిలోనైనా ఎముకల సాంద్రత క్షీణిస్తుంటే వారిలో బోలు ఎముకల వ్యాధి మొదలైనట్టుగా భావించాలి. దీనిని ప్రారంభ దశగా పరిగణిస్తారు. ఎముకలు వెంటనే వాటి సాంద్రతను కోల్పోవు. అందుకు కొంత సమయం పడుతుంది. ఈ దశలో రోగిలో ఎలాంటి లక్షణాలు అంతగా బయటపడవు. ఏదైనా గాయమైనప్పుడో, కిందపడినప్పుడు ఏర్పడినపగుళ్ల వల్లనోవ్యాధిలక్షణాలు బయటపడతాయి.

# ఘనంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఇటీవల నూతనంగా నియమితులైన ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని నారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మంథని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చాతరాజు రమేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా బోయిని నారాయణ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో బీసీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తోందని, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడితేనే బీసీలకు రాజ్యాధికారం, సముచిత గుర్తింపు లభిస్తాయని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీల అభ్యున్నతి



కోసం మంథని నియోజకవర్గంలోని బీసీలంతా బీజేపీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాష్, సీనియర్ నాయకుడు రాపర్తి సంతోష్, మంథని నియోజకవర్గ కో-కన్వీనర్ నాంపల్లి రమేష్, ఓబీసీ మోర్చా మంథని మండల అధ్యక్షుడు రేపాక శంకర్, పట్టణ అధ్యక్షుడు గుడ్ల గురువేష్, బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, చిలువేరి సతీష్, పట్టణ కార్యదర్శి సామల అశోక్, ఆయింటి మల్లేష్, మియాపురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీది ధిక్కార స్వరం

## బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్.. పులి రజనీకాంత్

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలస ముద్రం నందు శుక్రవారం కాళోజీ నారాయణరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వ హించారు. కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ప్రజా కవి కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర, ఆయన తెలుగు ప్రాముఖ్యతను వివరించిన తీరు అమోఘమని, ఆయన తెలుగు భాషకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు.ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచారని కొనియాడారు.తుది శ్వాస వరకు కూడా సమాజ శ్రేయస్సు కోసం తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు.కేసీఆర్ కాళోజీ నారాయణరావు



పేరిట విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత.. మాజీ కార్పొరేటర్లు ఉడుతల సారంగపాణి,మేకల బాబు రావు, నాయకులు ఇమ్మడి రాజు, చిన్న, మూటిక రాజు, అభిలాష్, కోటేశ్వర్, మహేందర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన ఆలయ చైర్మన్..



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన 5 ముఖ్యమైన పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గోదావరి తీరం శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు గుండా రాజు ముదిరాజ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గోదావరి పుష్కర ఘాటు వద్ద భారీ శివుని విగ్రహ ఏర్పాటు, మంథని గోదావరి పుష్కర ఘాటుకు కీ.శే. దివంగత నేత పాదరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ పేరు నామకరణం చేయుట, బోయినిపేటలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, బోయినిపేట లక్ష్మీ దేవర ఆలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, బోయినిపేటలో పట్టణ దవాఖానాకు భవన నిర్మాణం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గుండా రాజు మాట్లాడుతూ, మంథని గోదావరి పుష్కర ఘాటును ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, బోయినిపేటలో తాగునీటి, వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన గోదాసి వీరేశం కుమార్తె వివాహ వేడుకకు కొనాయిమా కులలోని పీఎస్ఆర్ గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.సంగెం మండలం కోట వెంకటాపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపెల్లి భాస్కర్ గౌడ్ కుమార్తె వివాహ వేడుక నర్సంపేట నియోజకవర్గం, గిర్నిబావిలోని వందన ఫంక్షన్ హాల్‌లో జరగగా, హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్యాల శ్రీను కుమార్తె సారీ ఫంక్షన్‌కు వారి నివాసంలో జరిగిన ఈ వేడుకలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు. భూపాలపల్లి నియోజకవర్గం, రేగొండ మండలం బాలయ్య పల్లి సర్పంచ్ తోట్ల రాజయ్య యాదవ్ కుమారుని వివాహ వేడుక పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్‌లో జరగగా, వధూవరులను ఆశీర్వదించారు. దుర్గంపేట గ్రామానికి చెందిన గడ్డం సదానందం కుమారుని వివాహ వేడుక వరంగల్ కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ హాల్‌లో హాజరై నూతన వధూవరులకు శు భాకాంక్షలు తెలిపారు.

# మల్లమ్మకు మంథని మున్సిపల్ చెర్మన్, వైస్ చెర్మన్, రామగిరి సర్పంచ్‌లు ఘన నివాళి

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామంలో రామగిరి మండల మాజీ ఎంపీపీ ఆరెల్లి కొమురయ్య గౌడ్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెల్లి శ్రీను మాతృమూర్తి స్వర్గీయ ఆరెల్లి గట్టుమల్లమ్మ, ఇటీవల మరణించడంతో, వారి నివాసానికి వెళ్లిన మంథని మున్సిపాల్ చైర్మన్ ఓద్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సరేందర్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి రామగిరి మండల సర్పంచ్ లు చిందం మహేష్, పుల్లెల భాగ్యలక్ష్మికొమురయ్య, లోకేసారా విరవేణి శ్రీనివాస్, సింగిరెడ్డిపల్లి, జూల్లా శ్రీనివాస్, లోకేసారా ఉప సర్పంచ్ రంగు రాజబాబు,అరెల్లి గట్టుమల్లమ్మ



చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

# వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా నాగులచవితి ఉత్సవాలు

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో కార్తీక శుద్ధ చవితి నాగుల చవితిని పురస్కరించుకొని ఉదయం 4:30 గంటలకు సుప్రభాత సేవ ఉత్తిష్ట గణపతికి నవరసాభిషేకం రుద్రేశ్వర స్వామికి రుద్రాభిషేకం సామూహిక రుద్రాభిషేకాలు నిర్వర్తించిన అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఆలనాట్య మండపంలో ప్రతిష్టించి శోడశోపచార పూజలు అనంతరం పాలు పెరుగు తేనె నెయ్యి చక్కెరలతో పంచామృతాభిషేకం హరిద్రా కుంకుమ విలేపన బస్మోదక గందోదక నారికేల పలాభిషేకం నిర్వర్తించడం జరిగినది.

నాగుల చవితి కార్తీక మాసం నాలుగో రోజు వస్తుంది పుట్టిన బిడ్డలు బ్రతకకపోతే పిల్లలు కలుగకపోతే నాగ విగ్రహానికి పూజించడం సాంప్రదాయం అలా నాగ మహిమతో పుట్టిన సంతానానికి నా అనే అక్షరంతో పేర్లు పెట్టడం సాంప్రదాయమని పురాణాల్లో నాగుల చవితి గురించి పురాణ గాథలు ఉన్నాయని నాగుల చవితి నాడు నాగేంద్రుని పూజిస్తే సౌభాగ్యాలు అష్టైశ్వర్యాలు లభిస్తాయని నమ్మకం మానవ శరీరం అనే పుట్టకు 9 రంధ్రాలు ఉంటా యని వాటిని నవరంధ్రాలు అంటారు. మానవ శరీరంలో నాడులతో ఉన్న వెన్నుముకను వెన్నుపాము అని అంటారు అందులో కుండలి శక్తి పాము ఆకారంలో ఉంటుంది ఇది మానవ శరీరంలో ఉంటూ కామ క్రోధ లోభ మదమాశ్చర్యాలు అనే విశాన్ని కక్కుతూ మానవుని లోని సర్వ గుణ సంపత్తిని హరించివేస్తుంది అందుకే నాగుల చవితి రోజు పుట్టలో పాలు పోస్తూ మహిళలందరూ మానవులలోని విష సర్పం కూడా శ్వేతతత్వం పొంది మహావిష్ణువునకి శేష పానుపుగా మారాలని పుట్టలలో పాలు పోసి నాగేంద్రుని పూజిస్తూ చెలిమిడి బెల్లం నువ్వుల ఉండలు అరటి పండ్లు సమర్పించి మహిళలు పుట్ట మట్టిని పుట్ట



బంగారంగా స్వీకరించడం జరిగినది.

చాలా మంది మహిళలు పిండితో తమ గృహాల్లో నాగ రూపాలు చేసి అర్చించడం ఆచారం ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారం గనుక దానిని దైవంగా భావించి మన పూర్వీకులు చెట్లను పుట్టలను పర్వతాలను నదులను దైవంగా భావించి పూజిస్తారు ఇది మన భారతీయ సంస్కృతి దీన్ని నిశితంగా పరిశీలిస్తే అందులో నాగుపామును నాగరాజుగా దైవంగా పూజిస్తారు ఇది పరోక్షంగా పంట పొలాలలో ఉన్న క్రిమి కీటకాలను భుజిస్తూ పరోక్షంగా పంటలను రక్షిస్తుంది పాముల భూమి లోపల అంతర్భాగంలో నివసిస్తూ భూసారాన్ని కాపాడుతూ ఉంటాయి.వేలాది మంది భక్తులు ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామి సన్నిధిలో నాగేంద్ర స్వామి సన్నిధిలో కార్తిక దీపాలు వెలిగించడం పుట్టలలో పాలు పోయడం జరిగినది. శుక్రవారం వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ వేద పండితులు మణికంఠ శర్మ అర్చకులు దత్త కుమార్ శర్మ, ప్రణవ్ శ్రవణ్, కాశీ లింగాచారి, వైదిక కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత సేవలందించారు.

# అఖిల భారత కిసాన్ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి..

## ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దీప




సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఐద్వా హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ రామ్ నగర్ లో నిర్వహించడం జరిగింది .ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలుగా ఎం. రమాదేవి,జిల్లా ప్రధాన కార్య దర్శి ఎల్. దీప మాట్లాడుతూ, అఖిల భారత్ కిసాన్ 36 జాతీయ మహాసభ లను జయప్రదం చేయాలని ఈనెల 15న నల్గొండలోని ఎన్ జి కళాశాల ప్రాంగణంలో నిర్వ హించే రైతు బహిరంగ సభకు రైతులు,వ్యవసాయ కార్మిక సంఘాలు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలి జిల్లా కార్యదర్శి దీప పిలుపు నిచ్చారు.అఖిల భారత కిసాన్ సభకు బహిరంగ సభకు మాజీ ఎంపీ బృందా కారత్, ఏఐకేఎస్ అఖిల భారత అధ్యక్షులు అశోక్ దావులే ,ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ తో పాటు పలువురు జాతీయ రైతు సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించ డంలో పూర్తిగా విఫలమ య్యారు వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్నప్పటికీ రైతులకు అవసరమైన సబ్సిడీ లు రైతులకు అందించకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వా లు కొమ్ముకోస్తున్నాయని అన్నారు. రైతులకు ఉత్పత్తి ఖర్చులు గిట్టుబాటు ధరలు లభించక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని. అకాల వర్షాలకు వాతావరణం అనుకూలించక రైతులు నష్టపోతున్న ప్రభుత్వాలు ఇవ్వాల్సిన రాయితులు ఇవ్వక అప్పుల బాధలతో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నా యని రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు.దేశంలో ఎక్కడైనా టెక్నాలజీ ఎంత పెరిగిన వరి పండించేది మట్టిలోనని అభివృద్ధి అనేది వ్యవసాయాన్ని ముందుకు తీసుకునే విధంగా ఉండాలి రైతుల భవిష్యత్తు బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటదని ప్రభుత్వం రైతు సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దని రైతు సమస్యలను పరిష్కరించాలని అన్నారు.రైతు సమస్య అంటే దేశ భవిష్యత్తు సమస్య కాబట్టి పెద్ద ఎత్తున రైతులు వ్యవసా య కార్మికులు,మహిళలు ప్రజలు ఈ బహిరంగ సభకు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావే శంలో జిల్లా ఉపాధ్య క్షురాలు ఏ. రామ తార జిల్లా సహాయ కార్యదర్శి జే. యమునా, జిల్లా కమిటీ సభ్యురాలు రాణి, కే రాధిక తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రామచందర్ రావు 'యాంటీ భారత్' అంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 60 వ డివిజన్ లో ముగ్గు పోయడం జరిగిం ది.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంచార్జ్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అంటే పేదలను రక్షించే, పేదల పక్షాన నిలబడే పార్టీ అని, పేదల అభివృద్ధితో పాటు భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే పార్టీ అని పేర్కొన్నారు. తెలం గాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం 'భారత్ సమ్మిట్' నిర్వహిస్తూ రాష్ట్రానికి పెట్టు బడులను తీసుకురావడంతో పాటు దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటేందుకు కృషి చేస్తుంటే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు 'యాంటీ భారత్' అంటూ వ్యాఖ్యానించ డం పట్ల కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.స్వాతంత్ర్య ఉద్య మంలో ఏనాడూ పాల్గొనని, దేశం కోసం తమ కుటుంబాలు గానీ, పార్టీ నేతలు గానీ ప్రాణత్యాగాలు చేయని బీజేపీ నాయకులకు దేశభక్తి గురించి మాట్లాడే అర్హత లేదని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విమర్శించారు.దేశ స్వాతం త్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి పూర్తి బాధ్యత ఉందని స్పష్టం



చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, భారత్ సమ్మిట్ ద్వారా విదేశీ పెట్టు బడులను ఆకర్షించేందుకు కృషి చేస్తుంటే, బీజేపీ నేతలు వివిధ దేశాలకు తప్పుడు సంకేతాలు వెళ్లేలా మాట్లాడటం బాధ్యతా రాహిత్యమని మండిపడ్డారు. దేశాన్ని అభి వృద్ధి పథంలో నడిపించక పోయినా ఫర్వా లేదు కానీ,మరోసారి భారత దేశాన్ని అవమానించేలా లేదా 'యాంటీ భారత్' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీజేపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తీవ్రంగా హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు,డివిజన్ అధ్యక్షులు నవీన్, నాయకులు పున్నం శ్రీనివాస్, కమల్, సాజిద్, అక్మల్, యుగేందర్, స్వప్న, మీనా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కౌన్సిలర్ అమీరిశెట్టి శ్రావణి రాకేష్

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

పేద ప్రజల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని 12వ వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ అన్నారు.. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో 12వ వార్డు పరిధి అంగన్వాడి స్కూల్లో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులను వారు పంపిణీ చేశారు.. తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సహకారంతో, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ , కమిషనర్ టి,రమేష్ సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నామని శ్రావణి రాకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ , జిపిఓ



మహేందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ అమిరిశెట్టి తిరుపతి, అమిరిశెట్టి రాకేష్, ఎండి నయీమ్, దొడ్ల సందీప్ , రామాంజనేయ చారి, గిరిధర్, .చంద్రశేఖర్, త్రినేష్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు..

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com